ప్రజాశక్తి

శనివారం 30 నవంబర్ 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



విఆర్ఒల సమస్యలు పరిష్కరించాలి..

నెల్లూరు :గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న శాఖ పరమైన పలు సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆయనను కలిసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. నీటి సంఘాల ఎన్నికలు కు ఓట ర్ల జాబితా తయారీ, రీ సర్వే గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు, చుక్కల భూములు, ఫ్రీ హెూల్ అసైన్డ్ మెంట్ తదితర పనులలో తీరిక లేకుండా వి ఆర్ ఒ లు పని చేస్తున్నరని పరిస్థితిని అర్థం చేసుకోని మున్సిపల్ కమిషనర్లు కేటాయించిన పన్ను వసూళ్ల కార్యక్రమం నుంచి తమను తప్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పంట అశోక్ కుమార్ రెడ్డి, కార్యదర్శి దారా రమణయ్య, డివిజన్ అధ్యక్షుడు యం నాగేశ్వరరావు, కార్యదర్శి తిరుమల రాజు, వి ఆర్ ఒ లు జగదీష్, రవి శేఖర్, రాజగోపాలు, విష్ణు, రాజేశ్వరి పాల్గొన్నారు.

రామాయపట్నంలో 'వసూల్ రాజాలు'..!

రామాయపట్నంలో వసూల్ రాజాల దందాకు తెరలేపారు. పోర్టు అనుబంధ పరిశ్రమలకోసం జరిగే భూసేకరణ, అందుకు సంబంధించిన పరిహారం పంపిణీలో వసూల్ రాజాలు చెప్పినదే వేదం.. అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది. వారు సిఫార్సు చేసినవాళ్లకు త్వరగా భూసేకరణ, పరిహారం అందిపోతోంది. ఇది అదునుగా చూసుకుని రైతుల వద్ద ముక్కుపిండి దందాలకు పాల్పడుతున్నారు. అవి ఇచ్చుకోలేనిని పేద, దళిత రైతులు నలిగిపోతున్నారు.

○భూసేకరణ, పరిహారంలో దందా

○రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

○నలిగిపోతున్న పేద రైతులు, దళితులు

ప్రజాశక్తి-కందుకూరు

రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల కోసం బలవంతపు భూసేకరణ జరుగుతోంది. 2013 భూ సేకరణ చట్టం అక్కడ అమలు కావట్లేదు. 75శాతం ప్రజల అనుమతి ఉంటేనే భూములు తీసుకోండి అని చట్టం చెబుతోంది. ప్రజలు ఏకగ్రీవంగా పరిశ్రమల కోసం తమ భూములు ఇవ్వలేమని గ్రామసభలలో తీర్మానం చేశారు. ప్రజల అభిప్రాయాలను పెడచేవిన పెట్టారు. చట్టాన్ని ధిక్కరించారు. మీరు అంగీకరించిన అంగీకరించకపోయినా 'మీ భూములు మేము తీసుకుంటామని ప్రజలను బెదిరిస్తున్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు ప్రజలు చేశారు. వాటన్నింటిని లెక్కచేయక భూములు లాక్కోవడానికి ప్రభుత్వం సిద్ధపడింది. తమ లక్ష్యం నెరవేర్చుకోవడానికి వసూల్ రాజాలను పురమాయిస్తున్నారు. వసూల్ రాజాలు చెప్పిందే వేదం. వారు చెప్పిన వారికే నష్టపరిహారం. త్వరగా అందుతున్న పరిస్థితి ఇక్కడ దాపురించింది. ఫలితంగా నిరుపేద దళిత, గిరిజన రైతుల దగ్గర పెద్ద మొత్తంలో పైకం వసూలు చేసి వసూల్ రాజాలు సిఫారసుతో పరిహారం పొందాల్సిన పరిస్థితి దాపురించింది. దీనికి రెవెన్యూ , భూసేకరణ అధికారుల ప్రోత్సాహం ఉందా లేక వసూల్ రాజాలే సొంతంగా ఈ హవా కొనసాగిస్తున్నారా అనే అనుమానం రైతులు వ్యక్తం చేస్తున్నారు. వసూల్ రాజాలు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. వీరికి అడ్డుకట్ట వేసేవారే లేరా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం వెంటనే కలెక్టర్, స్థానిక ఎంఎల్ఎ ఎమ్మెల్యే నాగేశ్వరరావు జోక్యం చేసుకొని వసూల్ రాజాల ఆట కట్టించి రైతులకు తగు న్యాయం చేయాలని చేవూరి గ్రామ రైతులు చీకుర్తి శివప్రసాద్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల అభ్యంతరాలు పక్కనపెట్టి బలవంతపు భూసేకరణ జరిగింది. ఇప్పుడు అదే తంతు కొనసాగుతోంది. గత ప్రభుత్వంలో 300 ఎకరాలు భూమి సేకరిస్తే ఈ ప్రభుత్వం వచ్చాక అది 1000 ఎకరాలకు చేరుకుంది. 2013 చట్టం అమలు కావడం లేదు. భూములు కోల్పోయి మేము వ్యవసాయ కూలీలుగా పనుల కోసం వలస వెళ్లాల్సి వస్తుంది. భూములు కోల్పోయినందున మా గ్రామం వల్లకాడు అవుతుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరు, ప్రజల యొక్క భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని మా ఊరికి దక్షిణం వైపు 400 మీటర్లు వరకు ఫ్యూచర్ అవసరాల కోసం భూమిని వదిలివేసి భూసేకరణ జరిపి మాకు న్యాయం చేయవలసిందిగా చేవూరు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రీసర్వే సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలకు పది రోజుల్లోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కావలి, కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం, విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు.. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, కావలి ఆర్‌డిఒ వంశీకష్ణ, తహాశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

పాఠశాలలతో అనుబంధం పెరగాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలల పాఠశాలలతో అనుబంధం పెంచుకోవాలని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఒ. ఆనంద్ శుక్రవారం తన ఛాంబర్‌లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో డిసెంబర్ 7న తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలన్నారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలు ముఖ్యమైన భాగమని తెలిపారు. పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించు కోవడానికి, ఇటువంటి సమావేశాలు దోహదపడ తాయన్నారు. పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల దష్టికోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు 5వ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. డి ఆర్ ఓ జె.ఉదయభాస్కర్ రావు,డిఇవో ఆర్. బాలాజీ రావు, సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జడ్‌పి డిప్యూటీ సిఇఒ మోహన్ రావు, డియం హెచ్ ఒ డా. పెంచలయ్య, ఐ టి డి ఎ పిఒ పరిమళ, బిసి వెల్ఫేర్ ఇంచార్జి అధికారి ప్రసూన పాల్గొన్నారు.

పూరేటిపల్లిలో ఆధార్ క్యాంప్

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

మండలంలోని పూరేటిపల్లిలో స్పెషల్ ఆధార్ క్యాంప్ పెట్టారు. ఈ క్యాంప్‌ను శుక్రవారం ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు. పరిశీలించారు. 25 మంది ఆధార్ అప్‌డేట్ చేసుకున్నట్లు డిజిటల్ అసిస్టెంట్ హరినాథ్ తెలిపారు.

ఉండవల్లి శ్రీదేవిని సన్మానిస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలపై చర్చ

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావులను తాడేపల్లిలోని వారి కార్యాలయంలో వేర్వేరుగా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఛైర్మన్లతో సంక్షేమ పథకాలు గురించి చర్చించినట్లు మోషే మీడియాకు తెలిపారు. ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , బిర్లా గ్రూప్ ఆఫ్ బిజినెస్ అధినేత సాయి కష్ణ నాయుడు , రావినూతల వెంకటేష్ ఉన్నారు.

గుండెపోటుతో కార్పెంటర్ మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులోని బిసి కాలనీకి చెందిన కార్పెంటర్ కోసూరు నరసింహాచారి(58) విధి నిర్వహణలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా పడిపో యాడు. దీంతో వెంటనే గుడ్లూరులో ప్రయివేటు వైద్యశాలకు తరలించారు చికిత్స అందించేలాగా ఆయన మతి చెందినట్లు తెలపడంతో కుటుంబ సభ్యులు విలపించారు. గుడ్లూరులో మంచి పేరు తెచ్చుకున్న కార్పెంటర్‌గా గా నరసింహ చారికి మంచి గుర్తింపు ఉంది. ఆయన ఆకస్మిక మరణంపై పలువురు విచారం వ్యక్తం చేశారు.ఆయన మృతదేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో కుల,మతాలకతీతంగా నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాల్లో భాగంగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో షైక్ షహబాజ్ అందించిన సహాయంతో పేదవారికోసం కందుకూరులో వృద్ధులను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషఉద్దీన్, పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన మాతత్వం ఒక వరం - దత్తత దానికి మరో మార్గం పోస్టర్ కలెక్టర్ శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పోందటం అతి సులభం అయిందన్నారు. దత్తత ఎలా పొందాలి అనే అంశాలు కావాల్సిన ధ్రువ పత్రాల గురించి పోస్టర్ లో విశదంగా వివరించారన్నారు.దత్తతకు సంబంధించిన మరింత సమాచారం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో గాని, ఐసీడీఎస్ అధికారులను గాని,జిల్లా బాలల పరి రక్షణ అధికారులను గాని సంప్రదించాలని కోరారు. ఐసిడిఎస్ పీడీ పీడీ హేనా సుజన్,బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ పాల్గొన్నారు.

ఆర్‌టిసిని గాడిలో పెడతాం..

జోనల్ ఛైర్మన్ 'సన్నపురెడ్డి'

మీడియాతో మాట్లాడుతున్న ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

గత ప్రభుత్వం ఆర్‌టిసిని నిర్వీర్యంచేసిందని, దానిని గాడిలోపెడుతామని ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నామ మాత్రంగా పాలనసాగిందన్నారు. అప్పట్లో అభివద్ధి జరిగింది అంటే కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ప్రజలకు అందాయన్నారు. ఎవరి మాట వినకుండా ఆర్‌టిసిలో ఏ విధమైన అభివద్ధి చేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా నియంతత్వ పాలన సాగించారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు.ఉద్యోగుల సంక్షేమం గురించి పూర్తిగా మరిచిపోయారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం బస్సులూ వెళ్లలేని దయనీయ స్థితికి రోడ్లను తీసుకొచ్చారని ఆయన విమర్శించారు. తాను ఆర్‌టిసి ఛైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌టిసి అభివద్ధికి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలందిచేందుకు ముఖ్యమంత్రి వద్ద నుంచి నెల్లూరు జిల్లాలోని మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి నారాయణలతో ఎమ్మెల్యేలతో కలసి అభివృద్ధిపరిచేందుకు తన వంతు కషి చేస్తానని తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల అవస్థలు వర్ణనా తీతమన్నారు. అన్ని శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు లాగానే ఆర్‌టిసిలో పనిచేసి రిటైర్డ్ అయ్యే సమయానికి వారికి రావాల్సిన ప్రాఫిట్స్ పెన్షన్ సమయానికి రాక ఏళ్లపాటు కార్యాలయాల చుట్టూ తిరగటం జరిగిందన్నారు. ఇక ముందు అలా లేకుండా వారిసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికిప్పుడే అన్ని చేసేస్తానని తాను చెప్పడం లేదన్నారు. క్రమేణ ఆర్టీసీని అభివద్ధి పథంలో నడిపించి ప్రజలకు మెరుగైన రవాణా వ్యవస్థను కల్పించే లక్ష్యంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి. నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్. జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ , ఓబీసీ మోర్చా రాష్ట్రా నాయకులు , ముక్కు రాధాకష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కరించాలి

కందుకూరులో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని సిఎండి ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని ఎస్ఈ కార్యాలయం ఎదుట శుక్రవారం మీటర్ రీడర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్‌పిడిసిఎల్ సిఎండి ఆదేశాల మేరకు సెప్టెంబరు మాసం నుంచి మీటర్ రీడర్లకు ఎస్క్రో అకౌంట్ ద్వారా సెప్టెంబర్ వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసినా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారిపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం ఎస్ఈని కలిసి తమ వేతన సమస్యను వివరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పి.శంకర్‌కిషోర్,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి. కష్ణ మాట్లాడారు. మీటర్ రీడర్స్ ప్రధాన కార్యదర్శి హజరత్ వలి, , మీటర్ రీడర్స్ కోశాధికారి ఆర్. బాలకష్ణ , వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య , రవిచంద్ర మాట్లాడారు.

ప్రజాశక్తి-కందుకూరు

విద్యుత్ శాఖలో మీటర్ రీడర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు ఎఐటియుసి అనుబంధ విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఆనందమోహన్, మీటర్ రీడర్స్ జిల్లా కార్యదర్శి కుంచాల సిద్దయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. మాలాద్రి ఉన్నారు.

ఎరువులు ఎంఆర్‌పి ధరలకు విక్రయించాలి : ఇంటూరి

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

సమీక్షలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

ఎరువులు ఎంఆర్‌పి ధరలకే రైతులకు అందించాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.కందుకూరు నియోజకవర్గంలోని 5 మండలాల వ్యవసాయ అధికారులతో శుక్రవారం ఎంఎల్ఎ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈనేల 26న 'ఎరువుల కొరతతో బ్లాక్‌లో అమ్మకాలు' అనే శీర్షికన ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దానికి స్పందించిన ఎంఎల్ఎ అధికారులతో భేటీ అయ్యారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించాలన్నారు. వ్యాపారస్తులు ఎరువులను ఎమ్మార్పీ ధరకు మాత్రమే విక్రయించాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు.. ఆర్.బి.కె కేంద్రాల్లో రైతులకు సరిపడా ఎరువులు నిల్వ ఉంచాలని అధికారులను కోరారు. ఎరువులు చిక్కక ఎక్క రైతు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి అనసూయ, మండల వ్యవ సాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యం

పరిష్కారానికి నోచని ప్రజా సమస్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కార్యదర్శులు ప్రదర్శిస్తున్న "ఈగో" కారణంగా ఇబ్బందు లు పడుతున్న ప్రభుత్వ ఉద్యోగుల ఉదంతమిది..ఇటీవల ప్రభుత్వం సాధారణ బదిలీల ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలోని వరిగొండ పంచాయతీ కార్య దర్శిగా ప్రవల్లిక, నరుకూరు సెక్రటరీగా అజీజ్‌లు బదిలీ పై వచ్చారు. రాజకీయ పైరవీల నేప థ్యంలో డిప్యూటీషన్ పై ఎంపిడిఒ నరుకూరుకు కార్యద ర్శిగా వచ్చిన ప్రవల్లికను వరిగొండ పంచాయతీకి, వరి గొండ గ్రామానికి సెక్రటరీగా బదిలీపై వచ్చిన అజీజ్ ను నరుకూరు పంచాయతీకి నియమించారు. అంతవరకు బాగానే వుంది. శాఖా పరమైన అంశాలపై తన వద్దకు వచ్చిన వరిగొండ సచివాలయం ఉద్యోగుల విషయంలో సెక్రటరీ అజీజ్ సానుకూలంగా స్పందిస్తుండగా, నరుకూరు సెక్రటరీ ప్రవల్లిక నిర్లక్ష్యంగా, బాధ్యతారాహి తంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు కార్యదర్శుల మధ్య 'ఈగో' నడుస్తోంది. వెరసి అటు వరిగొండ, ఇటు నరుకూరు సచివాలయం ఉద్యోగులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన ఎంపిడిఒ సైతం మిన్నకుండి పో వడంపై సచివాలయం ఉద్యోగులు అసహనం ప్రదర్శిస్తున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి సమస్యను సరిదిద్దాల్సిన అవసరముందంటున్నారు.

పలువురికి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ,వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గారైన పేర్ల సత్యనారాయణ అధికారిక పర్యటన సందర్భంగా కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మిత్రులైన చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులుకి సోషల్ సర్వీస్‌లోగౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీతలకు శుక్రవారం సన్మానం చేశారు. కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ క్రష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ఆర్.సి. కోట రాము, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ ఉన్నారు.

రోడ్డును పరిశీలిస్తున్న ఎంపిడిఒ

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - లింగసముద్రం

మండల కేంద్రమైన లింగసముద్రంలోని కోటయ్య సమాధి సమీపంలో నూతనంగా వేస్తున్న సిమెంట్ రోడ్డును ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాసరావు పరిశీలించారు.శుక్రవారం సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని మాజీ జెడ్పిటిసి, తెలుగుదేశం పార్టీ నాయకులు పురిమిట్ల ప్రభావతి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యతనిచ్చి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు పూరిమిట్ల గురునాథం, గాలంకి ప్రసాద్,చిరుతోటి బాలకోటయ్య,ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు,చిరుమామిళ్ల బ్రహ్మయ్య, ఎలిపాటి పుల్లయ్య,బొజ్జ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

రక్తదాతకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

62 సార్లు రక్త దానం చేసిన రమేష్‌ని సన్మానిస్తున్న దృశ్యం

కందుకూరుకు చెందిన మెగాస్టార్ చిరంజీవి అభిమాని కనమర్లపూడి రమేష్ గత 26 ఏళ్ల నుంచి నుండి హైదరాబాదు చిరంజీవి బ్లడ్ బ్యాంకుకు 62 సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కందుకూరు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పేర్ల సత్యనారాయణ అధికార పర్యటన సందర్భంగా రమేష్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ల క్రష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ఆర్.సి. కోట రాము, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు,ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవరావు ఉన్నారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేయనున్న పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహం 54 అడుగులలో తొలి అడుగుకు కూనం మాధవరావు రూ. 60,116 రూపాయలు విరాళం అందజేశారు. అయ్యప్ప దీక్షాపరులు మాచ వరపు రవిబాబు స్వామి, ఏం, వేణుగోపాల్ రెడ్డి స్వామి, గోనుగుంట కష్ణారావు స్వామి, చల్లా మురళీధర్ నాయుడు స్వామి, చక్కా చెన్నకేశవులు పూజలు నిర్వహించారు.

ఫ్యాన్లు బహూకరణ అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్) ఆధ్వర్యంలో శుక్రవారం బుజబుజనెల్లూరులోని డి.వి.ఎన్. యం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్ర పి.హెచ్.పి కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ తండ్రి స్వర్గీయ శాఖవరపు వెంకట రమణయ్య 10 వ వర్ధంతిని పురస్కరించుకోని పాఠశాలకు ఫ్యాన్లు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న 29వ డివిజన్ కార్పొరేటర్ బద్దేపూడి నరసింహా గిరి మాట్లాడుతూ తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్న వాళ్లు ఉన్నత స్థాయికి ఎదుగుతారని, మనం తల్లిదండ్రులను గౌరవిస్తే, మన పిల్లలు కూడా మనల్ని గౌరవిస్తారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు

మాట్లాడుతున్న జివిబి కుమార్

ఇందుకూరుపేటలో డిసెంబర్ 7,8 తేదీల్లో జరిగే సిపిఎం జిల్లా 25వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ కోరారు. కందుకూరులోని సుందరయ్య భవన్ లో శుక్రవారం ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకుడు మాదాల రమణయ్య అధ్యక్షతన జరిగింది. సిపిఎం కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల నిత్యావసర వస్తువులు ధరల పెరుగుతు న్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ప్రాంతీయ కమిటీ సభ్యులు దువ్వూరి జాన్, ఎస్. డి.గౌస్ బాషా, ఇందిరావతి, దార్ల మాధవరావు ఉన్నారు.

మైనారిటీల సంక్షేమానికి 'ఆవాజ్' కృషి

బ్రెడ్లు, పండ్లు అందజేస్తున్న ఆవాజ్ నాయకులు

ఆత్మకూరులో...

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-కోవూరు

ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఆవాజ్ కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఆవాజ్ (మైనారిటీ డెవలప్ మెంట్ ఫోరమ్) ఆవిర్భవించి 22 సంవత్స రాలు పూర్తి చేసుకుని 23వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆవాజ్ కోవూరు మండలం కమిటీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మైనారిటీలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిపై పోరాటం చేయడంలో ఆవాజ్ ముందు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు సబ్సిడీ లోన్, దులహన్ పథకం ఇంత వరకు అమలు చేయలేద న్నారు. ఇమామ్, మౌజన్‌లకు కూడా గత 6 నెలల నుండి జీతాలు చెల్లించలేదన్నారు. వీటన్నింటినీ ప్రభుత్వం వీలైనంత త్వరగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆవాజ్ లౌకికత్వంతో కుల, మతాలకు అతీతంగా అందరితో కలిసి పోరాటాలు చేస్తుందని ఆవాజ్ చేసే పోరాటాలలో మైనారిటీలు భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ కోవూరు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ చాన్‌బాషా, సయ్యద్ సర్దార్ అహ్మద్, మండల కమిటీ సభ్యులు అఫ్రోజ్, బాబు, హుమయూన్, మా బాషా, ఫాతిమా, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, గండవరపు బుజ్జయ్య, విజయ్, సురేష్, సుబ్బారావు, హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు టెక్కె ఉర్దూ పాఠశాలలో ఆవాజ్ కమిటీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి పి.యస్థానిబాషా మాట్లాడుతూ ఎపి ముస్లిం డెవలప్‌మెంట్ ఫోరం, ఆవాజ్ ఏర్పాటుకు గల కారణాలను విద్యార్థులకు వివరించారు. అవాజ్ అభివృద్ధి, భద్రత, లౌకికవాదం అనే అంశాలపై పనిచేస్తుందని వివరించారు. విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్న ఉపాధ్యాయులు కాలేషా, సుశీలమ్మకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆవాజ్ కమిటీ సభ్యులు పి.మస్తాన్, పి.సల్మాన్ ఖాన్, షేక్ ఖాజారహంతుల్లా, సయ్యద్ వసీంఅక్రమ్, షేక్.నాయబ్, షేక్.కాలేషా, షేక్ ఖాజాషరీఫ్, షేక్ హుస్సేన్, సయ్యద్ మాబాషా, షేక్.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆవాజ్ కమిటీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉర్దూ పాఠశాల విద్యార్థులకు కమిటీ సభ్యులు పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని బిజ్జంపల్లి ఉర్దూ పాఠశాలలో ఆవాజ్ కమిటీ 23వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు హుమేర, ఆవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, బాషా, రజాక్ అన్వర్ మసీద్ ఇమామ్ మోజన్లో తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా ఆవాజ్ కమిటీ ఆదేశాల మేరకు ఆవాజ్ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ చదువులో విద్యార్థినులు మంచి ప్రతిభ కనబర్చి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. వసతి గృహంలోని వసతులు గురించి విద్యార్థులను వార్డెన్ టి.సుకుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మర్రిపాడు ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ రహమతుల్లా, ఆవాజ్ కమిటీ సభ్యులు సయ్యద్ కాలేషా, షేక్ మహబూబ్ సాహెబ్, షేక్.కాలేషా, సయ్యద్ నాయబ్, సయ్యద్ ముస్తఫా, ఆవాజ్ కమిటీ అభిమానులు పాల్గొన్నారు.

మైనారిటీల అభివృద్ధే 'ఆవాజ్' ధ్యేయం

- ఆవాజ్ మండల నాయకులు మస్తాన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ముస్లిం మైనారిటీలను చైతన్యవంతం చేసి, వారిని అభివృద్ధి చేయడమే ఆవాజ్ (మైనారిటీ డెవలప్ మెంట్ ఫోరం) ప్రధాన లక్ష్యమని ఆవాజ్ మండల నాయకులు ఎస్.డి. మస్తాన్ స్పష్టం చేశారు. శుక్రవారం తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో ఆవాజ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మస్తాన్, ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.డి.గౌస్ బాషాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ ఆవాజ్ మైనారిటీ డెవలప్‌మెంట్ ఫోరం 22 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 23వ సంవత్సరంలోకి ప్రవేశించిందని తెలిపారు. "ఆవాజ్" అంటే ఉర్దూలో "ధ్వని" అని అర్థమన్నారు. ఇది ఒక స్వచ్ఛంద ట్రస్ట్, ప్రభుత్వేతర సంస్థ అని మస్తాన్ తెలిపారు. అవగాహనను పెంపొందిం చడం, న్యాయవాదాన్ని నిర్వహించడం, రక్షించడం ఆవాజ్ ఉద్దేశమన్నారు. అలాగే పర్యావరణ కాలుష్యాన్ని నిరోధించడంలో ప్రభుత్వం తీసుకున్న అనేక ముఖ్యమైన నిర్ణయాలను ఆవాజ్ ప్రభావితం చేస్తుందని మస్తాన్ తెలిపారు. ఇకపోతే అభివృద్ధి, భద్రత, లౌకికత్వం అనే నినాదంతో అవాజ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆవాజ్ మైనారిటీల సమస్యలపై పని చేస్తూ, మైనారిటీలను చైతన్యవంతం చేస్తుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఆవాజ్ కార్యక్రమాలను మరింతగా విస్తృతం చేయనున్నట్లు మస్తాన్ స్పష్టం చేశారు. ఆవాజ్ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు మస్తాన్, గౌస్‌బాషాలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆవాజ్ ప్రతినిధులు, ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఓ లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చౌటభీమవరం గ్రామంలో గత ఐదు నెలలుగా విఆర్ఓ లేక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ టిడిపి నాయకులు దామెర అనిల్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లామని తెలిపారు. దాంతో స్పందించిన ఆనం వెంటనే విఆర్ఓను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేశారు కానీ ఇంతవరకు తమ పంచాయతీకి విఆర్ఓను నియమించలేదని పత్రికా ముఖంగా వాపోయారు. అదే విషయాన్ని సంబంధిత తహశీల్దారుకు ఫోన్‌లో సంప్రదించగా ఆ గ్రామానికి కొండమీది కొండూరు విఆర్ఓ ప్రసాద నియమించామని తెలియజేశారు. ఆయన ఇంతవరకు తమ గ్రామానికి రాలేదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలానికి రూ.7కోట్ల సిఎస్ఆర్ నిధులను ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంజూరు చేశారని మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం బోగోలు మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఎనలేని సేవలు చేస్తున్నారంటూ గడచిన నెలల్లోనే నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు శాసనసభ్యులుగా ఎన్నికైన నాటినుండి అభివృద్ధి ఏ విధంగా చేయాలో చేసి చూపించారన్నారు. బోగోలు మండలంలో సిమెంటు రోడ్డు, డ్రైయినేజ్ పనులకు 2కోట్ల 96 లక్షల 50 వేల రూపాయలు, ఎన్ఆర్ఇజిఎస్ కింద ఎస్‌సి కాలనీలో 84 లక్షల 80వేల రూపాయలు మంజూరు చేశారని, మండలానికి మొత్తం 50 గోకులాల షెడ్లు మంజూరయ్యాయని, వాటి నిర్మాణానికి ఒక కోటి రూ.15 లక్షల నిధులు విడుదల చేశారని, ఒక్క గోకులం షెడ్డుకు 2 లక్షల 30 వేల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. మండలంలో 30మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మొదటి విడతగా 11 మందికి రూ.12 లక్షల 5వేలను చెక్కుల బాధితులకు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎన్ని బత్తిన వెంకటేశ్వర్లు, ఎల్.సుధీర్‌బాబు, ఎల్.మాధవరావు, రఘురాం నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, విజయ్‌యాదవ్, సుధాకర్ యాదవ్, ప్రభాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, అహ్మద్ బాషా, రఫీ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చౌట భీమవరం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దేవకుమార్ అనే ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్‌పై శుక్రవారం స్థానిక ఎంపిడిఒకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ నెల జీతం రాకుండా చేయడానికి బిల్లు ప్రభుత్వానికి పంపలేదని, దాంతో దేవకుమార్ కారణం చెప్పమని పంచాయతీ కార్యదర్శిని అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నెలరోజుల పాటు పనిచేసే వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించాల్సి ఉంటుందని ఉద్దేశపూర్వకంగానే పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ కలిసి తనకు మానసిక క్షోభకు గురిచేసే కించపరిచే మాటలు మాట్లాడి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దానిపై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతూ ఎంపిడిఒకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-కావలి : 16వ వార్డులోని రంగనాథపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ-1 గోవిందయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, సామార్థ్యాలను పరిశీలించి టీచర్స్ కి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కన్సిస్టెన్స్ వర్క్స్ పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం నిర్వాహకులతో మాట్లాడి వారికి రుచి శుచిగా ఆహారపదార్థాలు ఉండాలని తెలిపారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కావలి : డిసెంబర్ 1వ తేదీన కావలిలోని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ అండర్-12 బాలబాలికల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి 13 జిల్లాల నుండి బాల బాలికలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఏపీ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో భోజనం, వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిన నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. విజేతలకు కప్పులతో పాటు ప్రతిభ, ప్రశంసాపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లన్నీ డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పర్యవేక్షణలో జరుగుతున్నట్లుగా వివరించారు.

భవిత కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ గౌరవ సభ్యులైన కె.శ్రీనివాసరావు - లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కావలి పట్టణం భవిత కేంద్రంలో ఉన్న మానసిక దివ్యాంగులకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపకఅధ్యక్షులు సురేంద్ర ద్వారా చికెన్ బిర్యానీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, భవిత కేంద్ర ఉపాధ్యాయులు మమత, లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మమత, లక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉంటున్న మానసిక దివ్యాంగులకు అన్నదానం చేసిన కె.శ్రీనివాసరావు - లలిత దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఆటో డ్రైవర్‌గా ఉంటూ నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సురేంద్రను అభినందించారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : ముసునూరులో నివాసం ఉంటున్న రామిశెట్టి వేణు అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన నేపథ్యంలో తెలుసుకొని, రంగా విగ్రహం కమిటీ సభ్యులు రెండు మాసాలకు సరిపోయే బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాసరావు, ఆలా శీను, పసుపులేటి బాబూరావు, ఎ.ప్రభాకర్, కనకశీరీటి రామకృష్ణ, పార్ధసారథి, హరి, చంటి, తదితరులున్నారు.

దోమల నియంత్రణకు ఫాగింగ్

ప్రజాశక్తి-కావలి : పట్టణ పరిధిలోని 33వ వార్డు, ద్వారకా లాడ్జి కల్యాణ సెక్రటేరియేట్ 21వ వార్డు నెంబర్ 28 రైల్వే రోడ్డులోని ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు దోమల బెడద నియంత్రణ కోసం కావలి పురపాలక సంఘ పారిశుధ్య విభాగం వారు ఆయా ప్రాంతాలలో ఫాగింగ్ చేశారు. ఇకపై ప్రతిరోజూ ఫాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తారని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలియజేశారు.

సోషల్ మీడియాతో అనర్థాలు

ప్రజాశక్తి-విడవలూరు : పీబీఆర్ అండ్ వివిఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవేర్నెస్ ఆన్ ది మిస్ యూస్ ఆఫ్ సోషల్ మీడియా అండ్ సైబర్ బుల్లింగ్ అనే అంశంపై విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం సోషల్ మీడియా వల్ల ఉపయోగాలు దుష్ప్రభావాలు వివరించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : వ్యవసాయం సాగు చేసే కౌలు రైతులు కూడా ఈ పంట నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు కొన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శివకుమార్, మత్స్యశాఖ సహాయకులు కోటేశ్వరి, గ్రామవ్యవసాయ సహాయకులు వంశీ, రైతులున్నారు.

భద్రత కల్పించండి సారూ..

ప్రజాశక్తి-కొడవలూరు : తమకు భద్రత కల్పించాలని విడవలూరు మండలం పార్లపల్లికి చెందిన హిజ్రా మయూరి ఆధ్వర్యంలో శుక్రవారం దాదాపు 80మంది హిజ్రాలు కొడవలూరు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. వారి వినతి పత్రాన్ని స్టేషన్‌లో సమర్పించారు. హసీనా మృతికి గల కారణాలను వెంటనే తేల్చి భద్రత రక్షణలో తమకు రక్షణ కల్పించాలని పోలీసులను విన్నవించుకున్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మెప్మా ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బెజవాడ గోపాల్ రెడ్డి పార్కులో మహిళలతో నిర్వహించే మెప్మా అర్బన్ మార్కెట్‌ను నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ శుక్రవారం ప్రారంభించారు. ఈ అర్బన్ మార్కెట్టును ప్రతినెలా నిర్వహించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, బిట్రగుంట ప్రమీలమ్మ, పొదుపు సిఐ, రఘురాం, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు..

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని సముద్ర తీర ప్రాంతాలు ఊటుకూరు, పల్లిపాలెం, రామతీర్థం, తదితర గ్రామాల్లోని మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని శుక్రవారం తహశీల్దార్ చంద్రశేఖర్ తెలియజేశారు. అధిక వర్షపాతం వచ్చే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని తెలియజేశారు.

టిడిపి సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రధమ స్థానంలో నిలిపే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదుపై అందరూ సమిష్టిగా దృష్టి సారించాలన్నారు. ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్‌ల వారీగా టిడిపికి పోలైన ఓట్లలో 60శాతానికి పైగా సభ్యత్వ నమోదు చేయించేలా లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు అందరూ సహకరించాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సభ్యత్వం తప్పకుండా ఉండేలా చూడాలని నాయకులకు తెలిపారు. టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీసుకున్నానన్నారు. రూ.లక్ష చెల్లించి తనతో పాటు కుమార్తె ఆనం కైవల్యారెడ్డి, కుమారుడు ఆనం శుభకర్ రెడ్డి, ఆనం వివేకానంద కుమారుడు ఆనం రంగమయూర్ రెడ్డిలకు శాశ్వత సభ్యత్వం పొందారని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు తుమ్మల చేతుల మీదుగా ఆనం పార్టీ శాశ్వత నమోదును తీసుకున్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ టిడిపి నాయకులు, కౌన్సిలర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి-వరికుంటపాడు :

మండలంలోని కనియంపాడులో లేగదూడల ప్రదర్శనను శుక్రవారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన అందాల పోటీలు నిర్వహించిన పోటీలలో పలువురు రైతులు వారి దూడలను ప్రదర్శించారు. వారిలో ప్రధమ బహుమతి పోలబోయిన ధనలక్ష్మి, ద్వితీయ బహుమతి పోలుబోయిన నరేష్, తృతీయ బహుమతి మూల రాజశేఖర్ రెడ్డి, ఎంపికయ్యారు. వారికి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా విస్తరణ అధికారి శ్రీనివాసరావు, దుత్తలూరు పశు సంవర్ధక శాఖ సహాయక సంచాలకులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి ఎస్‌వి రాఘవేంద్ర, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేద శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు

మండలం చెంచులక్ష్మీపురం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం వారి ఆయుష్ శాఖ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని శుక్రవారం డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కావలి సబ్ డివిజన్‌లోని ఆయుర్వేద వైద్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు అధికంగా ఉండడంతో దేశ్‌కా ప్రకృతి పరీక్షాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చెంచులక్ష్మీపురం గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మౌలాలి, డాక్టర్ విజయ కుమారి, బోగోలు వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలుకు సంబంధించిన అసెస్‌మెంట్ ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఆదేశించారు. మహిమలూరులో జరుగుతున్న ఇంటిపన్ను నిర్ధారణను ఎంపిడిఒ శుక్రవారం పరిశీలించారు. అనంతరం సచివాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంబంధించి జియో టాగింగ్, ఎన్‌పిసిఐ బ్యాంక్ లింకింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నూతనంగా గృహ నిర్మాణాలను చేపట్టదలచిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన వారిని గుర్తించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జియో టాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. మహిమలూరు, నువ్వురుపాడు సచివాలయాలను సందర్శించి బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. శనివారం ఉదయం 6 గంటల నుండి తప్పనిసరిగా పెన్షన్ పంపిణీ సచివాలయ సిబ్బంది అందరూ కలిసి పూర్తి చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునికీకరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆనకట్ట ఆధునికీకరణ పనులను శరవేగంగా జరుగుతున్నట్లు ఇరిగేషన్ శాఖ ఇఇ ఆర్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడుతూ యుద్ధ ప్రాతికతన పనులను చేపడుతున్నామని రెండు నెలల్లోనే పూర్తిస్థాయిలో పూర్తవుతాయన్నారు. గ్రామ కొలను ఆధునికీకణకు ప్రభుత్వం తొమ్మిది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో గుత్తేదారు ఇప్పటికే ఆనకట్ట ఇరువైపులా రాతి కట్టడాలు తుది దశలో ఉన్నాయని బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యాయని కట్టపై విద్యుత్ స్తంభాలు తొలగింపునకు చలానా కట్టామని త్వరలోనే స్తంభాలను తొలగించి పనులను శరవేగంగా చేపడతామన్నారు. ఈ నిధులతో విద్యుత్ లైట్లు ఏర్పాటు, ట్రాక్, తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఇ చంద్రమౌళి, గుత్తేదారు అక్కి భాస్కర్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అధికారులు

చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి టిడిపి కార్యాలయంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు పోతున్నామని అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.74లక్షల సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. నేడు 15మంది లబ్ధిదారులకు రూ.26,89,866 సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సిఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వాన్ని దన్నారు. "ఆరోగ్యశ్రీ" కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సిఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. కావలి ట్రంక్ రోడ్డుకు మాజీ ఎంఎల్ఎ పార్వతమ్మ పేరు పెట్టాలనుకున్నామని వెల్లడించారు. ముసునూరు మందాడి చెరువును ట్యాంక్ బండ్‌గా మార్చి, దానిపై అందమైన లైట్‌లు వేయిస్తామన్నారు. ఈ లైట్ల వెలుతురులో రాత్రిపూట కూడా వాకింగ్ చేసుకునేందుకు సౌకర్యం కల్పిస్తామన్నారు. గతంలో నిలిచిన అన్నీ పనులు పూర్తి చేస్తామన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అన్ని మండలాల టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి నాదెళ్ల రాజా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఆయనతోపాటు కలిసి టిడిపి నాయకులు అడుసుమల్లి రమేష్, తెల్లగొర్ల గురుస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రోడ్డులన్నీ గతంలో అధ్వానంగా ఉన్నాయన్నారు.. ప్రస్తుతం ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ కృషితో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టుకుందని తెలిపారు. ఎంఎల్ఎ కృషి వల్ల ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు వేసి మెటల్ రోడ్లు లేకుండా చేయడంతోపాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఆయన కృషి అభినందనీయమని, ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని వారు కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు.

పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కొండబిట్రగుంటకు ఆర్‌టిసి బస్సు వేయండి

ప్రజాశక్తి-కావలి

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు పోవాలంటే బస్సు సౌకర్యం లేక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కావలికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సిద్ధి జయప్రతాప్ రెడ్డి శుక్రవారం నెల్లూరులో ఆర్‌టిసి రీజినల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డికీ వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ దుస్థితి మారలేదని, దాంతో పాటు రైల్వేస్టేషన్ స్టేషన్ కూడా మూసి వేయడంతో రైలు సౌకర్యం కూడా లేకుండా పోయిందని, కనీసం వారంలో ఒక్క శనివారం అయినా బస్సులు నడపాలని కోరారు. అలాగే కడప, ప్రొద్దుటూరు సర్వీస్‌లు రద్దు చేయడంతో రాయలసీమ జిల్లాలకు పోవడం కష్టమైందని వినతి పత్రంలో పేర్కొన్నారు.

రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు



ప్రజాశక్తి-కొడవలూరు : గత ప్రభుత్వం అనవసరపు నిబంధనలతో అర్హుల కార్డులు తీసేసిందని వారందరి కోసం కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి తెలిపారు. కొత్త రేషన్‌కార్డు కోసం అర్హులు డిసెంబర్ రెండో తేదీ నుండి 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు సంక్రాంతి లోపు అందించటం జరుగుతుందన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదపూరకంగా మెలగాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఫిర్యాదుదారులతో పోలీసులు పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెలగాలని కావలి డిఎస్‌పి శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలకు అభద్రతాభావం ఉండకూడదన్నారు. ఆయన వెంట ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు, ఎస్‌ఐలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, శీనయ్య, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు ఎస్‌ఐలు, శివకృష్ణారెడ్డి, ఆదిలక్ష్మి, రఘునాథ్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలను తగ్గించేందుకు చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలో ఎక్సైజ్ శాఖకు సంబంధించి క్రైమ్ శాతం తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పి.దయాసాగర్ తెలిపారు. కోవూరులోని ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బెల్ట్ షాపులు ఎక్కడ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా గంజాయి అనేది లేకుండా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అనధికారంగా గ్రామాల్లో గానీ మద్యం షాపుల పక్కన గానీ బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అనధికారకంగా మద్యం. నిల్వలుఉన్న గంజాయి అమ్ముతున్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా మద్యం షాపుల వేళలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకే అమ్మకాలు సాగించాలన్నారు. అదేవిధంగా ప్రతిషాపు ముందు ఎంఆర్‌పి ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. నిర్ధేశించిన వేళలు పాటించని షాపులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ కిషోర్, తదితరులున్నారు.

తల్లిదండ్రులకు భరోసా ఇవ్వండి..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పాఠశాలలపై పిల్లలకు, తల్లిదండ్రులకు నమ్మకం పెంచడానికి డిసెంబర్ 7వ తేదీ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ ఎం.శ్రీహరి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రణాళికాయుతంగా నిర్వహించాలని, తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. ప్రతిఒక్కరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల ప్రగతిపై చర్చ జరగాలని పాఠశాల అభివృద్ధికి ఆ మీటింగ్ ఒక వేదిక అవ్వాలని ఆయన వెల్లడించారు. అనంతరం ప్రధానోపా ధ్యాయులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ పి.వి.రత్నం, మెప్మా ఎఒ ఐ.వి.సుధాకర్ రావు, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ప్రధానోపా ధ్యాయులు, సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిసెంబర్ 7వ తేదీ నిర్వహించనున్న పేరెంట్స్ టీచర్స్ కమిటీ సమావేశాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఇఒ రహీం తెలిపారు. కోవూరులోని జెబిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

కె.వి.ఫీడర్‌కు కొత్త బ్రేకర్ ఏర్పాటు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని జమ్మిపాలెం గ్రామానికి సంబంధించిన ఫీడర్ బ్రేకర్ గత సంవత్సరం కాలంగా రైతులను ఇబ్బందికి గురిచేస్తుంది. మరమ్మతులకు గురైన బ్రేకర్ స్థానంలో శుక్రవారం రాత్రి కొత్త బ్రేకర్‌ను జెమ్మిపాలెం ఫీడర్‌కు అమర్చేలా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రొడక్షన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్‌కుమార్, ఆపరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మధుసూదన్ రెడ్డి, పర్యవేక్షణలో ప్రొటెక్షన్ ఎఇ సుబ్రహ్మణ్యం, ఆపరేషన్ ఎఇ కె.రమేష్‌బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.

In The Court of the III Addl. District Judge : Nellore

E.P. No. 735 / 2021

Arbitration Case No.350/2020

M/S Shriram City Union Finance Ltd, having its Branch Office at NELLORE-2 Rep by its GPA. Sri **P Ravindra** - Award- Holder

Vs

1. **Yaddala Penchalaiah**
2. **Y Chandrakala**
3. **Shaik Karimulla Basha** - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే13-12-2024ది** న **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District,Gudur District, Buja Buja Nellore Sub District,Nellore Municipal Corporation Limits, Kallurupalli area, Sy No.7/10 an extent of Ac 0.30 cents and Sy No.7/11 an extent of Ac.0-45 cents both total an extent of Ac.0.75 cents of land converted into house plots under a layout and in it plot bearing No.5 an extent of 28 ankanams or 187.292 sq mts **bounded on :- East :** Plot No 6, **West :** Plot No 4, **North :** Road, **South :** Plot Nos. 7 and 8, Within these an extent of 28 ankanams or 224 sq yards or 187.292 sq mts of vacent site along with right of way and all other easementary rights.

DHR Value of Rs.12,00,000/-
Amin Value of Rs.15,96,000/-
Market Value of Rs.8,90,000/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రకటన నోటీసు

మా కక్షిదారుడైన నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలం, చిన్నచెరుకూరు గ్రామ కాపురస్తులు **వేమారెడ్డి అరుణమ్మ,** భర్త **వేమారెడ్డి వెంకట సుబ్బారెడ్డి** అను వారి సంజాయిషీ మేరకు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది యేమనగా ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తిని మా కక్షిదారుడు నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, పోస్టల్ కాలనీ, 3వ అడ్డరోడ్డు, ఎ.కె.నగర్ పోస్టు, డోరు నెం.26/516, కాపురస్తులు సయ్యద్ రహంతుల్లా కుమారుడు **సయ్యద్ దిల్షాద్** గారు 1. **యనమల లక్ష్మమ్మ, యనమల వెంకటేశ్వర్లు** మరియు 9 మంది యితరుల నుండి వారి G.P.A. **గువ్వల సుధాకర రెడ్డి** గారి వద్ద నుండి **రిజిస్టరు విక్రయ పత్రం తే09-01-2023 ది రి॥ దా॥ నెం.221/2003** SRO. నెల్లూరు ద్వారా కొనుగోలు చేసుకొని సర్వసంపూర్ణ హక్కులతో అనుభవించుకొనుచూ ఉన్నారు. సదరు ఆస్తిని సదరు **సయ్యద్ దిల్షాద్** గారు తన స్వయార్జితపు ఆస్తి అని సదరు ఆస్తిపై యితరులెవ్వరికిని అమ్ముజూపగా మా కక్షిదారుడు సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించి ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యిందును గురించి ఎవరికైననూ ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల అట్టి వారు తమ ఆక్షేపణలను వ్రాతమూలకముగా తగువైన ఆధారములతోటి ఈ దిగువ తెలిపిన అడ్రసుకు ఈ ప్రకటన తేది నుండి 7 రోజుల లోగా తెలియజేయవలసినది. గడువు దాటిన తర్వాత వచ్చు ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఆస్థి షెడ్యూలు

నెల్లూరు జిల్లా, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, నెల్లూరు సిటీ, నెల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి యేరియాలో చేరిన నెల్లూరు బిట్-II యేరియా M.P. హరిజనవాడ, వార్డు నెం.16-3, డోరు నెం.16 కు సమీపములోని, 249 రు, పట్టా దాఖలా **స.నెం.784/B** లో **య.0.50 ట్లు** మరియు **స.నెం.783 లోని య.0.87 ట్లు** వెరశి **య1.37 ట్లు** భూమిని యిండ్ల ప్లాట్లుగా లే అవుట్ చేయబడి ప్లాను దాఖలా **ప్లాటు నెం.18 రు,** 39 ank. 47 Sft. స్థలమునకు **హద్దులు :- తూర్పు:** స.నెం. 784/P, 784/A లోని భూమి, **దక్షిణం:** 19 నెంబరు ప్లాటు, **పడమర:** లేఅవుట్ రోడ్డు మరియు **ఉత్తరం:** 17 నెంబరు ప్లాటు, యిందుకు సంబంధించి అన్ని యీజ్‌మెంటు హక్కులతోటి.

ఇట్లు
కె.రఘునాథ రెడ్డి, అడ్వకేటు,
టెక్కేమిట్ట, నెల్లూరు-3.